# 101. ప్రాచీన కవిత్వం

## మాదిరి ప్రశ్నాపత్రం

సమయం: 3 గం॥ మార్కులు: 80

### విభాగం-ఎ

**ఈ క్రింది వాటిలో ఐదింటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. 5×4=20**

1. మదనానలంబు సహింప నోపక ప్రమదవనంబున
2. ఇవ్విధంబున సర్వస్వహీనుండనై యెట్లు పోవనేర్తు?
3. జనకులకుం గర్ణయుగళ సద్భూషణముల్.
4. హరియంచున్ గిరియంచు నేల చెడ మోహాంధుండవై పుత్రకా!
5. సానబట్టిన మకరాంకు శస్త్రమనగ
6. అల్క మానవుగదా ఇకనైన నరాళకుంతలా!
7. క్షితి నిటుగాదె యొక్కొకనికిన్ నడుమంత్రపుఁగల్మి కల్గినన్.
8. అమ్మకచెల్ల! నా హృదయమమ్మక చెల్లదు వీనికియ్యేడన్.

### విభాగం - బి

9. **ఏదేని ఒక భాగం నుంచి పద్యాలకు సమగ్ర వ్యాఖ్య రాయండి. 2×7½=15**

ఎ) అ) నలదమయంతు లిద్దఱు మనః ప్రభవానల బాధ్యమానులై
సలిపిరి దీర్ఘవాసర నిశల్ విలసన్నవనందనంబులన్
నలినదళంబులన్ మృదుమృణాళములన్ ఘనసారపాంసులం
దలిరుల శయ్యలన్ సలిలధారలఁ జందన చారు చర్చలన్.

ఆ) ఎల్ల శరీరధారులకు నిల్లను చీకటి నూతిలోపలం
ద్రెళ్ళక వీరు నేమను మతిభ్రమణంబున భిన్నులై ప్రవ
ర్తిల్లక సర్వమున్నతని దివ్యకళామయ మంచు విష్ణునం
దుల్లముఁజేర్చి తారడవి నుండుట మేలు నిశాచరాగ్రణీ!

(బి) (అ) చక్కనిదాననంచు నెలజవ్వని నంచు జగంబులోనఁబే
రెక్కిన దాన నంచుఁబతియెంతయు నాకనురక్తుఁడంచుఁదా
నిక్కుచు విఱ్ఱవీఁగుచు గణింపదు కాంతల సత్య యింతకున్
ద్రుక్కక యున్నె నీ మహిమ సూచిన బోఁటులు విన్నవించినన్.

(ఆ) కోపమొకింతలేదు, బుధ కోటికిఁ గొంగు పసిండి, సత్యమా
రూపము, తారతమ్యము లెఱుంగు స్వతంత్రుఁడు, నూతన ప్రియా
టోపము లేని నిశ్చలుఁ డిటుల్ కృతలక్షణుఁడై చెలంగఁగా
ద్వాపర లక్షణుండనఁగ వచ్చునొకో యల ధర్మనందనున్.

**10.** (ఎ) నన్నయ వర్ణించిన నలుని పాత్ర చిత్రణను మీ పాఠ్యభాగమాధారంగా వివరించండి.? **15**

(లేదా)

(బి) మీ పాఠ్యభాగమాధారంగా నన్నయ కథాకథన పద్ధతిని ఆవిష్కరించండి?

**11.** (ఎ) ప్రహ్లాద–హిరణ్యకశిపుల సంవాదాన్ని వివరించండి? **15**

(లేదా)

(బి) 'ప్రహ్లాదచరిత్ర' ఆధారంగా ప్రహ్లాదుని గుణశీలాలు వర్ణించండి?

**12.** (ఎ) సత్యభామ పాత్ర ముక్కుతిమ్మన గారి 'అద్భుత కవితా ప్రతిభకు నిదర్శనము' వివరించండి.? **15**

(లేదా)

(బి) 'విజయవిలాసము'లోని "ప్రతిపద్యచమత్కృతిని" తెలపండి?